RNI No - APTEL/2022/81596

# జనోదయ

janodaya

కరీంనగర్ బుధవారం 01.04.2026 సంపుటి : 03 సంచిక : 116 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Wednesday 01.04.2026 Volume: 03 Issue 116 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక


## దేశంలో ఇంధన పరిస్థితి అదుపులో ఉంది

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



**వావ్ థరాద్:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తలెత్తిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇంత సంక్షోభంలోనూ ఇండియాలో పరిస్థితి అదుపులో ఉందని చెప్పారు. భారత్ సమర్ధవంతంగా అమలు చేస్తున్న విదేశాంగ విధానం, ప్రజల ఐక్యతే ఇందుకు కారణమని అన్నారు. ప్రధానమంత్రి గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారంనాడు అసర్వా-అసర్వా-ఖేద్‌బ్రహ్మ రైలు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. పలు రైల్వే ప్రాజెక్టులను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, జాతీయ సంఘీభావం అవసరమైన ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్ నేతలు భయాలు, వదంతులు వ్యాప్తి చేయడంలో బిజీగా ఉన్నారని తప్పుపట్టారు. చిక్కులు మరింత పెరుగుతాయని కాంగ్రెస్ ఎదురుతెన్నులు చూస్తోందని, తమ రాజకీయ ప్రయోజనాల కోసం పరిస్థితిని వాడుకునేందుకు రాజకీయ రాబందులా ఎదురు చూస్తోందని విమర్శించారు.





## పొత్తిళ్ల నుంచి హత్యల దాకా

## కన్నవారు రాస్తున్న..

# రక్త చరిత్రలు

7లో..

- మద్యం మత్తులో భార్యాపిల్లలపై దాడి.. తల్లీ కొడుకు మృతి
- భర్త వేధింపులు భరించలేక పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య
- ఫ్లష్ ట్యాంక్‌లో పసికందు మృతదేహం..
- వేర్వేరు ఘటనల్లో ఆరుగురు మృతి

ప్రాణం పోసే చేతులే ప్రాణం తీస్తున్నాయి.నూరేళ్లు నిండక ముందే చిన్నారుల ఆయుష్షును కన్నవారే హరిస్తున్నారు. క్షణికావేశం, వివాహేతర సంబంధాలు, ఆర్థిక ఇబ్బందులు ఇలా అనేక కారణాలతో పసి పిల్లల రక్తంతో కన్నవారి చేతులు తడిసిపోతున్నాయి.నిత్యం ఎక్కడో ఓచోట అనేక విషాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.తాజాగా మద్యం మత్తులో ఓ వ్యక్తి భార్య, పిల్లల ప్రాణాలు తీసిన ఘటన ఒకచోట.. భర్త వివాహేతర సంబంధంతో భార్య తన పిల్లలను చంపి, తాను తనువు చాలించిన ఘటన మరోచోట.. ఫ్లష్ ట్యాంక్‌లో శిశువు మృతదేహం.. తాజాగా హైదరాబాద్‌లో జరిగిన ఈ దారుణ ఘటనలు ఉలిక్కిపడేలా చేస్తున్నాయి..

## ఒంటిచేత్తో పంజాబ్‌ను గెలిపించిన కూపర్

### పోరాడి ఓడిన గుజరాత్

ఐపీఎసల్ పంతొమ్మిదో సీజన్‌లో వరుసగా నాలుగో మ్యాచ్‌లో ఛేజింగ్ జట్టే విజేతగా నిలిచింది. ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ అదిరే బోణీ కొట్టింది. బౌలర్ల విజృంభణతో గుజరాత్ టైటాన్స్‌ను కట్టడి చేసిన పంజాబ్‌ను కూపర్ కొన్నొల్లీ(74 నాటౌట్) ఒంటిచేత్తో గెలిపించాడు. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(37) మెరుపులతో అలవోకగా లక్ష్యాన్ని అందుకునేలా కనిపించినా.. ఇంప్యాక్ట్ ప్లేయర్ ప్రసిధ్ కృష్ణ(3-29) వరుస వికెట్లతో భయపెట్టాడు. కానీ, చివరిదాకా నిలబడిన కూపర్.. గ్జావియర్ బార్ట్‌లెట్(11 నాటౌట్)తో కలిసి జట్టును గెలిపించాడు.పద్దెనిమిదో సీజన్ రన్నరప్ పంజాబ్ కింగ్స్ విజయంతో పంతొమ్మిదో సీజన్‌ను మొదలెట్టింది. ఉత్కంఠ పోరులో గుజరాత్ టైటాన్స్‌పై వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా కూపర్ కొన్నొల్లి(74 నాటౌట్) అర్ధశతకంతో జట్టును గెలిపించాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా చివరిదాకా నిలబడిన కూపర్ పంజాబ్‌ను విజయ తీరాలకు చేర్చాడు. ముల్లన్‌పూర్‌లో గుజరాత్‌ను 162కే కట్టడి చేసిన పంజాబ్ కింగ్స్‌కు కగిసో రబడ ఆదిలోనే షాకిచ్చాడు. డేంజరస్ ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(7) అశోక్ శర్మ క్యాచ్ అందుకోగా పెవిలియన్ చేరాడు. 7 పరుగులకే వికెట్ పడిన వేళ కూపర్ కొన్నొల్లి(74 నాటౌట్) జతగా మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(37)లు దూకుడుగా ఆడాడు. రెండో వికెట్‌కు76 రన్స్ జోడించిన ఈ జంటను రషీద్ ఖాన్ విడదీశాడు.ప్రభ్‌సిమ్రన్ ఔటయ్యాక వచ్చిన శ్రేయాస్ అయ్యర్(18), నేహల్ వధేరా(3)లు విఫలమయ్యారు. అప్పటికీ పంజాబ్ విజయానికి 42 బంతుల్లో యాభై రన్స్ అవసరమవ్వగా కొన్నొల్లి, శషాంక్ సింగ్()లు జట్టును గెలిపించే బాధ్యత తీసుకున్నారు. కానీ, ఇంపాక్ట్ ప్లేయర్ ప్రసిధ్ కృష్ణ(3-29) తెలివైన బౌలింగ్‌తో వరుస బంతుల్లో శశాంక్, మార్కస్ స్టోయినిస్(0)ను ఔట్ చేయడంతో గుజరాత్ రేసులోకి వచ్చింది.రబడ ఓవర్లో కొన్నొల్లి రెండు ఫోర్లు బాదగా.. ప్రసిధ్ బౌలింగ్‌లో యాన్సెన్ సిక్సర్‌తో మ్యాచ్‌ను పంజాబ్ వైపు తిప్పాడు. ప్రసిధ్ విసిరిన షార్ట్ పిచ్ బంతిని గ్జావియర్ బార్ట్‌లెట్(11 నాటౌట్) స్టాండ్స్‌లోకి గుజరాత్ ఆశలపై నీళ్లు చల్లాడు. చివరి ఓవర్లో 2 పరుగులు అవసరమవ్వగా..



బౌండరీతో పంజాబ్‌కు 3 వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు కూపర్.

## ఒకేసారి మూడు నెలల రేషన్

### పౌర సరఫరాల శాఖ



**హైదరాబాద్, మార్చి 31 :** ఒకేసారి మూడునెలల రేషన్ బియ్యం పంపిణీ చేయనున్న ట్టు పౌరసరఫరాల శాఖ తెలిపింది. బుధవారం నుంచి ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన బియ్యాన్ని పంపిణీ చేయనున్నట్టు పేర్కొన్నది. ఇందుకు సంబంధించి అవసరమైన బియ్యం స్టాక్‌ను రేషన్‌షాపులకు అలాట్ చేసినట్టు వెల్లడించింది. రాష్ట్రం లో 1.05 కోట్ల రేషన్‌కార్డులు ఉండగా, 3.39 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారని వివరిం చింది. వీరికి పంపిణీ కోసం ప్రతినెలా సుమారు 2 లక్షల టన్నుల బియ్యం అవస రమవుతాయని, దీంతో మూడునెలలకు 6లక్షల టన్నుల సన్న బియ్యా న్ని అం దుబాటులో ఉంచినట్టు పేర్కొన్నది.కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పంపిణీ చేస్తు న్నట్టు తెలిపింది. కాగా, ప్రస్తుతం గోదాముల్లో బియ్యం నిండుగా ఉండటం, రా బోయే సీజన్లకు సంబంధించి ధాన్యాన్ని నిల్వ చేసే పరిస్థితి లేకపోవడంతో గోదా ములను ఖాళీ చేయించాలనే ఉద్దేశంతో కేంద్రం ఒకేసారి మూడునెలల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.

## రాయితీలు ఒప్పందాలు కాదు, సడలింపులే!

### మహారాష్ట్ర పరిశ్రమల కేసులో సుప్రీం స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, మార్చి 31:** ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చిన పన్ను రాయితీలను ఎప్పుడైనా ఉపసంహరించవచ్చని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఒకసారి ప్రకటించిన పన్ను రాయితీ జీవితకాలం కొనసాగే హక్కు కాదని తేల్చిచెప్పింది. ఏ హక్కుతో ప్రభుత్వం ఆ రాయితీ ఇచ్చిందో అదే హక్కుతో ఉపసంహరిం చుకోవచ్చని మహారాష్ట్రకు సంబంధించిన కేసులో జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేలతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకొనే పరిశ్రమలకు మహారాష్ట్ర ప్రభుత్వం 1994లో రాయితీలను ప్రకటించింది. ఆ తర్వాత ఆర్థిక సమస్యల కారణంగా 2001లో ఉపసంహరించింది. దాంతో సొంతంగా ప్లాట్లు పెట్టుకొని తమకు అవసరమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుంటున్న కంపెనీలు ఇది అన్యాయమంటూ హైకోర్టు ను ఆశ్రయించారు. హైకోర్టు వారికి అనుకూలంగా తీర్పునిచ్చింది. తాజాగా సుప్రీంకోర్టులో కేసు విచారణకు వచ్చింది. రాయితీలు ఒప్పందాలు కావని, అవి సడలింపులు మాత్రమేనని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ప్రభుత్వం మాట తప్పకూడదనే సిద్ధాంతం ఇక్కడ వర్తించదని చెప్పింది. రాయితీ ఉప సంహరణ పరిశ్రమనే తలకిందులు చేసే పరిస్థితి ఉంటే అన్యాయం అవు తుందని, అలాంటి పరిస్థితి లేనప్పుడు రాయితీ ఉపసంహరించుకొనే అధికా రం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రజాప్ర యోజనం కోసం ప్రభుత్వం ఏ నిర్ణయాన్నయినా ఏ దశలోనైనా మార్చుకోవచ్చని చెప్పింది.

## అసెంబ్లీ సాక్షిగా


2లో..

# అక్షర సైనికులపై వివక్ష

### జర్నలిస్టుల రక్షణ బిల్లు ఎక్కడ? మీడియా ఉన్నది వాడుకోవడానికేనా?

- ఇతరులకు రక్షణ.. జర్నలిస్టులకు శిక్షా?
- లాయర్లకు చట్టబద్ధమైన భద్రత.. జర్నలిస్టులకు మాత్రం బలిపశువుల పాత్రేనా?
- మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు ఇప్పటికే జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను అమలు
- నాలుగో స్తంభంపై నడిరోడ్డున ఖూనీ... జర్నలిస్టుల రక్షణ బిల్లును అటకెక్కించడం కుట్ర కాదా?

తెలంగాణ శాసనసభ వేదికగా తాజాగా ముగిసిన బడ్జెట్ సమావేశాలు రాష్ట్రంలోని పలు వర్గాలకు చట్టబద్ధమైన భరోసాను కల్పించిన ప్పటికీ, ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచే జర్నలిస్టుల విషయంలో మాత్రం ప్రభుత్వం అత్యంత దారుణమైన వివక్షను ప్రదర్శించింది. మార్చి 30న ముగిసిన అసెంబ్లీ సమావేశాల్లో న్యాయ వాదులకు, గిగ్ వర్కర్లకు మరియు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు రక్షణ కల్పించే చట్టాలను అత్యంత వేగంగా ఆమోదించిన పాలకులు, క్షేత్రస్థాయిలో ప్రాణాలకు తెగించి పనిచేసే జర్నలిస్టుల రక్షణ బిల్లును (Journalists Protection Act) కనీసం ప్రస్తావించకపోవడం గమనార్హం. ఇది పాలకుల ద్వంద్వ వైఖరిని మరియు మీడియా రంగాన్ని వారు కేవలం ఒక ప్రచార సాధనంగానే చూస్తున్నారనే చేదు నిజానికి అద్దం పడుతోంది.



తెలంగాణ శాసనసభ వేదికగా తాజాగా ముగిసిన బడ్జెట్ సమా వేశాలు రాష్ట్రంలోని పలు వర్గాలకు చట్టబద్ధమైన భరోసాను కల్పించిన ప్పటికీ, ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచే జర్నలిస్టుల విషయంలో మాత్రం ప్రభుత్వం అత్యంత దారుణమైన వివక్షను ప్రదర్శించింది. మార్చి 30న ముగిసిన అసెంబ్లీ సమావేశాల్లో న్యాయ వాదులకు, గిగ్ వర్కర్లకు మరియు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు రక్షణ కల్పించే చట్టాలను అత్యంత వేగంగా ఆమోదించిన పాలకులు, క్షేత్రస్థాయిలో ప్రాణాలకు తెగించి పనిచేసే జర్నలిస్టుల రక్షణ బిల్లును (Journalists Protection Act) కనీసం ప్రస్తావించకపోవడం గమనార్హం. ఇది పాలకుల ద్వంద్వ వైఖరిని మరియు మీడియా రంగాన్ని వారు కేవలం ఒక ప్రచార సాధ నంగానే చూస్తున్నారనే చేదు నిజానికి అద్దం పడుతోంది.

# అసెంబ్లీ సాక్షిగా

# అక్షర సైనికులపై వివక్ష

**• ఇతరులకు రక్షణ.. జర్నలిస్టులకు శిక్షా?**

**•లాయర్లకు చట్టబద్ధమైన భద్రత.. జర్నలిస్టులకు మాత్రం బలిపశువుల పాత్రేనా?**

**•మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు ఇప్పటికే జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను అమలు**

**•నాలుగో స్తంభంపై నడిరోడ్డున ఖూనీ... జర్నలిస్టుల రక్షణ బిల్లును అటకెక్కించడం కుట్ర కాదా?**

తెలంగాణ శాసనసభ వేదికగా తాజాగా ముగిసిన బడ్జెట్ సమా వేశాలు రాష్ట్రంలోని పలు వర్గాలకు చట్టబద్ధమైన భరోసాను కల్పించిన ప్పటికీ, ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచే జర్నలిస్టుల విష యంలో మాత్రం ప్రభుత్వం అత్యం త దారుణమైన వివక్షను ప్రదర్శిం చింది. మార్చి 30న ముగిసిన అసెంబ్లీ సమావేశాల్లో న్యాయ వాదులకు, గిగ్ వర్కర్లకు మరియు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు రక్షణ కల్పించే చట్టాలను అత్యంత వేగంగా ఆమోదించిన పాలకులు, క్షేత్రస్థాయిలో ప్రాణాలకు తెగించి పనిచేసే జర్నలిస్టుల రక్షణ బిల్లును (Journalists Protection Act) కనీసం ప్రస్తావించకపోవడం గమనార్హం. ఇది పాలకుల ద్వంద్వ వైఖరిని మరియు మీడియా రంగా న్ని వారు కేవలం ఒక ప్రచార సాధ నంగానే చూస్తున్నారనే చేదు నిజానికి అద్దం పడుతోంది.

**న్యాయవాదులకు భద్రత.. జర్నలిస్టులకు బలిపశువుల పాత్రేనా?**

అసెంబ్లీలో అత్యంత ప్రాధాన్యతతో ఆమోదం పొందిన 'తెలంగాణ న్యాయవాదుల రక్షణ బిల్లు - 2026' ద్వారా న్యాయవాదులకు వృత్తిపర మైన భరోసా దక్కింది. గతంలో జరిగిన పలు సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, న్యాయవా దులపై దాడులు చేస్తే కఠిన శిక్షలు విధించేలా, వారిపై తప్పుడు కేసులు నమోదు కాకుండా ముందస్తు విచారణ జరిపేలా ఈ చట్టం రూపొందించబడింది. న్యాయవా దుల రక్షణ విషయంలో చూపిన ఈ సానుకూల దృక్పథం, అదే స్థాయిలో సమాజం కోసం పోరాడే జర్నలిస్టుల విషయంలో ఎందుకు కరువైందన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. సమాజంలో ఇసుక మాఫియా, భూకబ్జాలు, రేషన్ బియ్యం అక్రమ దందాలను బయ టపెట్టినప్పుడు జర్నలిస్టులపై భౌతిక దాడులు నిత్యకృత్యమయ్యాయి. అటువంటి సమయంలో అక్షర సైని కులను అక్కున చేర్చుకోవాల్సిన ప్రభుత్వం, వారిని అక్రమ కేసులు మరియు దాడులకు 'బలిపశువుల ను' చేస్తూ చట్టపరమైన రక్షణను నిరాకరించడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు.

**నాలుగో స్తంభంపై నడిరోడ్డున ఖూనీ... ఇది కుట్ర కాదా?**

రాష్ట్రంలో వార్తలు రాసినందుకు జర్నలిస్టులను వేధించడం, అక్ర మంగా అరెస్టులు చేయడం మరి యు దారుణంగా హత్యలు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కలం గొంతు నొక్కితే పాలకుల వైఫల్యాలను ప్రశ్నించే వారు ఉం డరనే ధీమాతోనే జర్నలిస్టుల రక్షణ బిల్లును అటకెక్కించారా అనే అను మానాలు బలపడుతున్నాయి. మహా రాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు ఇప్పటికే జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను అమలు చేస్తుం టే, ప్రగతిశీల రాష్ట్రమని చెప్పుకునే తెలంగాణలో ఆ ఊసే ఎత్తకపో వడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందనే విమర్శలు వస్తున్నాయి. రక్షణ చట్టం లేకపోతే జర్నలిస్టులు భయపడి వాస్తవాలు రాయడం మానేస్తారని, అది కేవలం అవినీతిపరులకు, మాఫియా శక్తు లకు మేలు చేస్తుందని జర్నలిస్టు లోకం ఆవేదన వ్యక్తం చేస్తోంది. అమ్ముడుపోని కలంపై అక్రమ కేసులు బనాయిస్తూ, వారిని మానసికంగా కుంగదీయడం పాలకుల అసహనానికి నిదర్శనం.

**గిగ్ వర్కర్లు మరియు ఇతర వర్గాలకు రక్షణ కవచం**

ఈ సమావేశాల్లో ప్రభుత్వం 'గిగ్ వర్కర్ల సంక్షేమ బిల్లు'ను ప్రవేశపెట్టి డెలివరీ బాయ్స్ మరియు డ్రైవర్లకు సామాజిక భద్రత కల్పించింది. అలాగే, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల జీతం నుండి కోత విధించే 'తల్లిదండ్రుల పోషణ బిల్లు' ను కూడా ఆమోదించింది. ఇవన్నీ ఆహ్వానించదగ్గ పరిణామాలే అయి నప్పటికీ, సమాజం కోసం సారథిగా పనిచేస్తూ, ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల సమస్యలను మాత్రం ప్రభుత్వం గాలికొదిలేసింది. కేవలం అక్రెడిటేషన్ కార్డుల పొడిగింపు లేదా ఆరోగ్య కార్డుల వంటి కంటి తుడుపు చర్యలతో జర్నలిస్టులను మభ్యపెట్టాలని చూడటం వారిని అవమానించడమే. జర్నలిస్టులకు కావాల్సింది తాత్కాలిక ఊరటలు కాదు, విధి నిర్వహణలో వారికి లభించే శాశ్వత చట్టబద్ధమైన భద్రత.

**అసంఘటిత అక్షర సైనికులపై అణచివేత ధోరణి**

ప్రభుత్వం ఇతర వర్గాలకు రక్షణ కల్పిస్తూ జర్నలిస్టులను విస్మరిం చడం వెనుక ఉన్న ప్రధాన కారణం వారిని అసంఘటిత శక్తిగా భావిం చడమే. న్యాయవాదులు లేదా ఇతర ఉద్యోగ సంఘాలు ఒక శక్తిగా ఏర్ప డి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినప్పుడు,



వారి ఓటు బ్యాంకును దృష్టిలో ఉంచుకుని పాలకులు తలొగ్గుతు న్నారు. కానీ జర్నలిస్టులు వేర్వేరు యూనియన్లుగా చీలిపోవడం పాల కులకు వరంగా మారింది. ఈ బలహీనతను ఆసరాగా చేసుకుని, వారి భద్రతను గాలికొదిలేయడం అత్యంత విచారకరం. ప్రశ్నించే గొంతును అణచివేయడం ద్వారా శాంతిభద్రతలను కాపాడలేమని ప్రభుత్వం గుర్తించాలి.

**తక్షణ డిమాండ్..వర్కింగ్ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్**

ప్రభుత్వం ఇప్పటికైనా తన వివక్ష ను వీడి, జర్నలిస్టులకు చట్టబ ద్ధమైన భద్రతను కల్పించాల్సిన అవసరం ఉంది. న్యాయవాదుల చట్టం తరహాలోనే జర్నలిస్టులపై దాడులకు పాల్పడే వారిపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని, వారిపై కేసులు పెట్టే ముందు స్వతంత్ర కమిటీ విచారణ జరపాలనే నిబంధనలను తీసుకురా వాలి. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతే భారీ ఆర్థిక సాయం మరి యు కుటుంబంలో ఒకరికి ఉద్యోగ భరోసా కల్పించాలి. ప్రజాస్వామ్య

## సందర్భం

వ్యవస్థలో నాలుగో స్తంభం బలంగా ఉంటేనే సమాజం బాగుంటుందని, కలం కవాతు మొదలైతే అది ఏ శక్తినైనా గద్దె దించుతుందని పాల కులు గుర్తుంచుకోవాలి. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనైనా 'తెలం గాణ జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని' ప్రవేశపెట్టాలని మీడియా లోకం ముక్తకంఠంతో డిమాండ్ చేస్తోంది. జర్నలిస్టుల సహనాన్ని పరీక్షిం చకుండా, వారి వృత్తి గౌరవానికి భంగం కలగకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలి.

వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ , 9848559863



# పంటలకు మద్దతు ధర ప్రకటించి

# చట్టబద్ధత కల్పించాలి

- డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఆత్మహత్యలను నివారించాలి
- జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ

**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) మార్చి 31**

దేశంలో నిరుద్యోగం లేకుండా ఉండాలంటే, వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించి కొత్త వంగడాలను తయారు చేసి వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసినప్పుడు మాత్రమే నిరుద్యోగం లేకుండా పోతుందని జస్టిస్ బి.చంద్రకుమార్, ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ అన్నారు. మంగళవారం వరంగల్ మహానగరం అబ్బని కుంట తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో రాష్ట్ర రైతు సంక్షేమ సమితి,తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ బి. చంద్ర కుమార్ మాట్లాడుతూ.. మన దేశంలో వ్యవసాయ రంగం 60% మంది ఆధారపడి జీవిస్తున్నారు. ఇటువంటి రంగాన్ని బలోపేతం చేయకుండా నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలను కొనసాగించడం జరుగుతుంది. అప్పటి కేంద్ర ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలను ఆపాలంటే వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అనుకొని దీని నివారణకు ఏ రకంగా చర్యలు చేపట్టాలి అనే ఉద్దేశంతో డాక్టర్ స్వామినాథన్ కమిటీని వెయ్యడం జరిగింది. ఈ కమిటీ అనేక రకాలుగా ఆలోచించి కొన్ని కొత్త వంగడాలను దిగుబడి పెరిగే విధంగా తయారుచేసి రైతాంగానికి దిగుబడి వచ్చే విధంగా విత్తనాలను అందించాలని ఈ పంటలును ప్రభుత్వమే మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేపట్టాలని రైతులకు రూపాయి పెట్టుబడికి మరో 50 పైసలు కలిపి మొత్తంగా రూపాయి న్నర అందించాలని నివేదికను ప్రభుత్వానికి అందించిందన్నారు. ఈ కమిటీని ఈరోజు వరకు ఏ ప్రభుత్వాలు అమలు చేయలేదన్నారు. ఇతర దేశాల కొన్ని పంటలను మన దేశంలో విచ్చలవిడిగా ఎలాంటి సుంఖాలు లేకుండా అమ్ముకునే విధంగా కేంద్ర ప్రభుత్వం వారికి అనుమతులు ఇవ్వడాన్ని చూస్తే మన వ్యవసాయ రంగాన్ని మరింత నిర్వీర్యం చేసే ఆలోచనతో ఉందని అన్నారు. దీని ఉద్దేశంగానే రైతులు పండిస్తున్న పంటలకు పూర్తిస్థాయిలో ప్రతి పంటకు మద్దతు ధర ప్రకటించకపోవడం నాణ్యమైన విత్తనాలను అందించకపోవడం విచ్చలవిడిగా విత్తన కంపెనీలకు అనుమతి ఇవ్వడం , కొన్ని కంపెనీలు నకిలీ విత్తనాలను తయారు చేయడం రైతులకు నాణ్యమైన విత్తనాలు అందీయకపోవడం వలన నష్టంలో వ్యవసాయ రంగం కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు పూర్తిస్థాయిలో ఎరువులను అందించకపోవడం మూలంగా సరైన సమయంలో పంటకు ఎరువు వెయ్యకపోవడం నష్టాలకు దారితీస్తున్నదన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలంటే రైతులు, రైతు సంఘాలు ఐక్య ఉద్యమాలు చేయవలసిన అవసరం





ఏర్పడిందని చంద్రకుమార్ అన్నారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ.. రైతులు అనేక నష్ట కష్టాలకు ఓర్చుకొని పంటలు పండిస్తే సరైన ధరలు రాక పెట్టిన పెట్టుబడి రాకపోవడం మూలంగా అప్పుల ఊబిలో కూరుకుపోయి కొట్టుమిట్టు ఆడుతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు రైతుల పంటలకు సరైన ధరలు ప్రకటించకపోగా వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతోనే విదేశీ పంటల దిగుమతికి విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ.. సుంకాలను ఎత్తివేసిన కారణంగానే మన పంటలకు సరైన ధరలు రాకపోవడానికి కారణమని అన్నారు. రైతులు నష్టాలలో ఉంటేనే వ్యవసాయాన్ని వదిలి వేస్తారని ఉద్దేశంతో ఈ రకమైన దిగుమతులు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుంది దీని ఫలితంగానే మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చిన ఉద్దేశం అని అన్నారు. ఈ చట్టాలను ఉపసంహరించుకుంటానని చెప్పిన ప్రధాని మోడీ ఈ రోజు వరకు పూర్తిస్థాయిలో ఈ చట్టాలను విరమించుకోకుండా ఎలాగైనా చట్టాలను అమలు చేసే విధంగా ప్రయత్నాలను కొనసాగిస్తున్నాడని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే విధంగా చూస్తున్నాడు. మన వ్యవసాయాన్ని నష్టాల్లో ఉండాలని ఉద్దేశంతోనే పంటలకు సరైన మద్దతు ధరలు ప్రకటించకుండా రైతును రాజును చేస్తానని మాటలు మాట్లాడుతూ రైతాంగాన్ని మభ్యపెడుతున్నారన్నారు. ప్రభుత్వాలు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలంటే ఈ డిమాండ్లను అమలు చేయాలని రాష్ట్ర సదస్సు తీర్మానించనైనది. ఈ కార్యక్రమంలో సోమిడి శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు. ఓదెల రాజయ్య, తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి. సోమ రామ్మూర్తి, తెలంగాణ ఉద్యమకారుల వేదిక కన్వీనర్, పల్నాటి మల్లేశం, రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ రైతు సంక్షేమ సమితి, వంగూరు నరసింహ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ రైతు సంక్షేమ సమితి, సంగతి రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి, వన్నాల తిరుపతిరెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు రైతు ఐక్యవేదిక తెలంగాణ, ఇందూరి తిరుపతి, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రైతు హక్కుల సాధన సమితి, మస్కు తిరుపతి, కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు రైతు హక్కుల సాధన సమితి, ఊరటి అంశాల రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు తెలంగాణ రైతు సంఘం, మమ్మద్ షేక్ హుస్సేన్, హనుమకొండ జిల్లా కార్యదర్శి తెలంగాణ రైతు సంఘం, వరికల కిషన్ రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు తెలంగాణ రైతు రక్షణ సమితి మరియు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

1) స్వామినాథం సిఫారసులను అమలు చేయాలి

2) రైతులు పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

పంటలకు మద్దతు ధరను చట్టబద్ధత కల్పించాలి

3) విత్తనం, విద్యుత్తు, మార్కెట్ కొత్త చట్టాలను ఉపసంహరించుకోవాలి.

4) విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు

ప్రభుత్వమే 50% సబ్సిడీతో అందించాలి

5) ఫసల్ బీమా పథకాన్ని కొనసాగించాలి,

ప్రీమియం పూర్తిగా ప్రభుత్వమే చెల్లించాలి

6) పంటలకు అనుకూలంగా కేంద్రీకరణ చేపట్టి

75% సబ్సిడీపై యంత్రం పరికరాలు అందించాలి

7) బలవంత భూసేకరణ ఆపాలి,

2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలి

8) ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా

అందిస్తూ వారి కుటుంబంలో ఒకరికి 10000 /-పింఛన్ ఇవ్వాలి

9) 60 సంవత్సరాలు పైబడిన రైతులకు

ప్రతి నెల 6వేల రూపాయల పింఛను అందించాలి

10) రైతు సంఘం నుండి స్థానిక సంఘాల్లో

మహిళ రైతులకు సభ్యునిగా ఎన్నుకోవాలి

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తిప్పలు

**●ఉచిత ఇసుక పాలసీ ఏమాయే..?**

**●ఇసుక ట్రిప్పు రూ. 2 వేలు**

**●సామాన్య ప్రజల సొంత అవసరాలకు ఉచితంగా ఇసుక సంఫరా**

**●పెద్దపెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లలో మాత్రమే సరఫరా చేయాలి**

**●జిల్లాలోని 6 ఇసుక రీచ్‌ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చు**

**●ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు మాత్రమే ఇసుక తీసుకోవాలి**

**●నిర్దేశిత ధర కంటే అధికంగా ఇసుక విక్రయిస్తే ట్రాక్టర్ సీజ్**

**జనోదయ, మంథని:**

సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్‌ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకొని వెళ్లవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. 8 జనవరి 2025 (బుధవారం) జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి సాండ్ కమిటి సమావేశం నిర్వహించి నూతన ఇసుక పాలసీ ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి తరువాత జనవరి 16 నుంచి జిల్లాలో సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్‌ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకో వచ్చని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో వినియోగించు కునేందుకు జిల్లా ప్రజలు సుల్తానాబాద్‌లోని నీరుకుల్ల, గట్టెపల్లి, ముత్తారం లోని ముత్తారం, అడవి శ్రీ రాంపూర్, మంథనిలోని విలోచవరం, అంతర్గాంలోని గోలివాడ ఇసుక రీచ్ లలో ఎక్కడి నుంచైనా ట్రాక్టర్లలో ఇసుక తీసుకోవచ్చని అన్నారు. ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా తీసుకునే ఇసుక సొంత అవసరాలకు మాత్రమే వాడాలని, ఈ ఇసుకను మన జిల్లా పరిధిలో మాత్రమే వాడాలని, ఎక్కడా ఇసుక డంప్‌లు సృష్టించడానికి వీలు లేదని,ఇసుక డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించాలని, సాయంత్రం 5 తరువాత ఇసుక తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి మొదటి సారి 25 వేల జరిమానా,రెండవ సారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ఇసుక తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని, డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు. జిల్లా లోని 6 ఇసుక రీచ్ లకు సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి,ప్రతి రోజు తరలించే ఇసుక వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు ప్రతి వారం ఇసుక తరలింపు చేయాలని అన్నారు. వివరాలను కలెక్టర్ కు సంబంధిత తహసిల్దార్లు నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలోని ఇసుక రీచ్ ల నుంచి తీసుకునే ఇసుక ప్రజలకు జిల్లా యంత్రాంగం విక్రయించాలని మించకుండా నిర్ణయించిన ధర అన్నారు.ట్రాక్టర్ ఇసుక పెద్దవల్లి పట్టణ ప్రాంతంలో రూ. 1400, సుల్తానాబాద్ లో రూ. 1000, జూలపల్లిలో రూ. 1700, ఓదెల లో 1150, శ్రీరాంపూర్ లో రూ. 1100, పాలకుర్తిలో రూ. 2500, అంతర్గాంలో రూ. 1000, రామగుండంలో రూ. 2600, మంథనిలో రూ. 1500, ధర్మారంలో రూ. 2300, కమాన్ పూర్ లో రూ .2200, రామగిరి లో రూ. 2200 మాత్రమే విక్రయించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా ట్రాక్టర్ ఇసుక నిర్ణీత ధర కంటే అధికాంగా విక్రయిస్తే 08728 223318, 08728 223310 ఫోన్ నెంబర్ల ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఫిర్యాదు నమోదు చేస్తే సంబంధిత ట్రాక్టర్ల సీజ్ చేయడం జరుగుతుందని, మొదటి సారి 25 వేలు, రెండవ సారి 50 వేల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 6 ఇసుక రీచ్‌ల నుంచి పెద్దవెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లు మాత్రమే ఇసుక తీసుకొని వెళ్లాలని, లారీలు, టిప్పర్లు వంటి పెద్ద వాహనాలు, ఇతర జిల్లాల ట్రాక్టర్లు వినియోగించేందుకు వీలు లేదని అన్నారు.




## అటవీశాఖ అడ్డగింపు

మంథని మండల పరిధిలోని విలోచవరం ఇసుక రీచ్‌కు వెళ్లిన ట్రాక్టర్లను అటవీ శాఖ అధికారులు అడ్డగించి కార్యాలయానికి తరలిస్తున్నారు. విలోచవరం వరకు గోదావరి తీరం మొసళ్ళ పెంపక అభయారణ్య పరిధిలో ఉన్నదని ఇక్కడ ఇసుక తీయవద్దని ఖరాఖండిగా చెబుతున్నారు. పోలీసులు సైతం అక్రమ ఇసుక రవాణా దారులను పట్టుకుని కేసులు నమోదు చేసిన సందర్భాలు ఉన్నాయి. అలాగే మంథని మండలంలో పలుచోట్ల ఇసుక దంపులను గుర్తించి తాసిల్దార్ కార్యాలయానికి తరలించిన ఉదంతాలు ఉన్నాయి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మొదలు కాకముందే ఇసుక అక్రమ రవాణా దారులు వందలాది ట్రిప్పుల ఇసుకను తరలించి సొమ్ము చేసుకున్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్లకు కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేసి ట్రాక్టర్ యజమానులు రూ. 2 వేలు వసూలు చేస్తున్నారు. దూరాన్ని బట్టి ఈ ధర మారుతున్నది. ఇప్పటికీ ఇసుక పై సరైన పాలసీ లేనట్లు తెలుస్తోంది. ఇసుక పాలసీకి తూట్లు పొడిచి నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణాదారులు వ్యవహరిస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వాళ్ళు, మైనారిటీ తీరని వాళ్ళు ఇసుక తరలించే ట్రాలీ ట్రాక్టర్లను అతివేగంతో నడిపి ప్రమాదాలకు కారణం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

---

### మహాలక్ష్మి పథకంతో

# మహిళలకు ఆర్థికాభివృద్ధి

### కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**జనోదయ, హనుమకొండ, మార్చి 31:**

రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. హనుమకొండ బస్ స్టేషన్‌లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రీజియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ పథకం ద్వారా మహిళలు విస్తృతంగా ప్రయాణాలు చేసి ఇప్పటివరకు సుమారు 290 కోట్ల ప్రయాణాలు చేసి దాదాపు రూ.పదివేల కోట్ల మేర ఆదా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై




మాట్లాడారు. రాష్ట్రంలో మహా లక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు జీరో టికెట్ ద్వారా ఉచితంగా ప్రయాణించేందుకు తోడ్పడుతుందని అన్నారు. మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకొని ఆర్థికంగా లాభపడుతున్నారని తెలిపారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతోందని, అన్ని వర్గాల మహిళలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా నిత్యం బస్సుల్లో ప్రయాణించే పలువురు మహిళా ప్రయాణికులను ఆర్టీసీ అధికారులు శాలువాలు, బహుమతులతో సత్కరించారు. కార్యక్రమంలో వరంగల్ రీజనల్ మేనేజర్ ఎస్. భవాని ప్రసాద్, డిప్యూటీ ఆర్ఎం (ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్, వరంగల్ వన్ డిపో మేనేజర్ పుప్పాల అర్పిత పాల్గొన్నారు.

---



### గెలిపించండి

# సేవకుడిలా పని చేస్తా

**వరంగల్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా అడ్వకేట్ గంధంశివ నామినేషన్ దాఖలు**

**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) మార్చి 31**

వరంగల్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో భాగంగా 2026–27 సంవత్సరమునకు అడ్వకేట్ గంధంశివ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గంధంశివ మాట్లాడుతూ.. సీనియర్ మరియు జూనియర్ మరియు మహిళా అడ్వకేట్ లకు నా నమస్సులు అని తెలియజేశారు. గంధంశివ అనే నేను వరంగల్ బార్ అసోసియేషన్ 2026–27 సం.కు జనరల్ సెక్రెటరీగా పోటీ చేస్తున్నాను. మీ అందరి అమూల్యమైన ఓటుతో నన్ను దీవించి ఏప్రిల్ 10వ తారీకు నాడు జరిగే ఎన్నికలలో నన్ను గెలిపించవలసిందిగా మీ అందరికీ విన్నవించుకుంటున్నానని అన్నారు. ఇందులో భాగంగా నేను నామినేషన్ వేయడానికి సపోర్ట్ చేసి నా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. దయచేసి నన్ను గుర్తుంచుకోండి మీ అందరికీ అనునిత్యం సేవకుడిలా పనిచేస్తానని అన్నారు.

జనోదయ



# చిన్న ఉద్యోగులపై పెద్ద నిర్లక్ష్యం


## హెూంగార్డుల బదిలీలపై పట్టింపులేని ప్రభుత్వాలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హోంగార్డులను స్వరాష్ట్రాలకు బదిలీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అనేక మార్లు రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించినప్పటికీ ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి.



- ఎంతకాలం విన్నవించాలి..
- ప్రభుత్వాలకు పట్టదా?
- ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు స్పందించాలి
- స్థానికత కలిగిన 200 మంది హోంగార్డులను సత్వరమే బదిలీ చేయాలి

15 సంవత్సరాల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో నియమితులైన దాదాపు 200 మంది హోంగార్డులు చాలీచాలని రోజు వారి వేతనాలతోను, కుటుంబాలకు దూరంగా ఉంటూ తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారు.వారంతా రాష్ట్ర స్థానికతను కలిగి ఉన్నారు. ఇంటర్మీడియట్ వరకు వారి చదువు రాష్ట్రంలోనే కొనసాగింది. దీంతో వారు తెలంగాణలో నాన్ లోకల్‌గా పరిగణించబడుతున్నారు.





**జనోదయ: : హైదరాబాద్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన 2014 తరువాత ఆంధ్రప్రదేశ్ స్థానికతకు చెందిన హోమ్ గార్డ్స్ తెలంగాణలో ఉండిపోవలసి వచ్చింది. అన్ని ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులను వారి స్థానికత ప్రకారం మార్చినప్పటికీ, హోంగార్డులను మార్చలేదు. హోంగార్డ్స్ కానిస్టేబుల్‌గా చాలా మంది రిక్రూట్ అయ్యారు.రాష్ట్రంలోని హోగార్డుల సమస్యల పరిష్కారంపైన, తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీల వ్యవహారంపైన ఏపీలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హెూంగార్డులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం తమ విధులతోను, కుటుంబాలకు దూరంగా ఉంటూ అంకిత భావమైన సేవలందిస్తున్న తమపై ఇంత నిర్లక్ష్యమా అని వారు అంటున్నారు. ఉమ్మడి హోమ్ గార్డు ఉద్యోగం కోసం తెలంగాణలోను, కుటుంబం ఆంధ్రప్రదేశ్ లోను ఉంటూ వారి విధులు కొనసాగిస్తున్నారు. హోంగార్డుల అసలు విధులతోపాటు మంత్రులు, పోలీసు ఉన్నతాధికారుల ఇళ్లల్లో అనధికారిక సేవలకు వినియోగించుకుంటున్నారు. హోమ్ గార్డుల ఉద్యోగం తెలంగాణలోను, కుటుంబం ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం వలన వారు మానసికంగాను, కుటుంబ పరంగాను విధులకు వెళ్లడానికి రవాణా పరంగా, ఆర్థికంగా సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. అదే తరహాగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన హోంగార్డులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర విభజన జరిగి యేండ్లు గడుస్తున్నా స్వరాష్ట్రాలకు వెళ్లాలని ఎదురుచూస్తున్న హోమ్ గార్డుల సమస్యల్ని ఇప్పటికే అనేక మార్లు ప్రభుత్వాల దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చినా పరిష్కారమవ్వలేదు. హోమ్ గార్డుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తెలంగాణలో పనిచేస్తున్న వారిని రాష్ట్రానికి వచ్చేలా కృషిచేయాలని అనేకసార్లు ఏపీ ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు లేఖలు రాసినప్పటికీ కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదు. హోమ్ గార్డుల తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉండటం వలన, వారి బాగోగులను చూసుకోలేకపోతున్నారు. ఒక వైపు వారి పిల్లలు తెలంగాణలోను, ఆంధ్రప్రదేశ్‌లోను చదువుతున్నారు. వారి బదిలీలు సకాలంలో కొనసాగకపోవడంతో భవిష్యత్తులో రాష్ట్ర స్థానికతను కోల్పోవలిసి వస్తుంది. చిన్నస్థాయి ఉద్యోగులు, వారి కుటుంబ, ఆర్థిక పరిస్థితులు దృష్టా హోంగార్డులు తెలంగాణలో పనిచేస్తుండటంతో వారి కుటుంబాల బాగోగులను పట్టించుకునే పరిస్థితి లేకుపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హోమ్ గార్డులు చిన్న స్థాయి ఉద్యోగులు, వారి కుటుంబం, ఆర్థిక పరిస్థితులు దృష్టా హోంగార్డులు తెలంగాణలో పనిచేస్తూ ఉండిపోవడం వల్ల వారి కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికైనా ఏపీలో కూటమి ప్రభుత్వం సత్వరమే స్పందించి హోంగార్డుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.

**ఎంతకాలం విన్నవించాలి..**

**ప్రభుత్వాలకు పట్టదా?**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హోంగార్డులను స్వరాష్ట్రాలకు బదిలీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అనేక మార్లు రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించినప్పటికీ ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఏపీ సీఎం చంద్రబాబు నుంచి హోంమంత్రి వంగలపూడి అనిత, సీఎస్‌తోపాటు డీజీపీకి అనేక మార్లు లేఖలు రాసినప్పటికీ, స్వయంగా వినతులు ఇచ్చినప్పటికీ వారు పట్టనట్టు ఉంటున్నారు. సామాన్య హోంగార్డులకు చిన్న బదిలీ సమస్యను మాత్రం ఉభయ రాష్ట్రాల్లో ఎన్ని ప్రభుత్వాలు మారినా వాటిని పట్టించుకోకపోవడం దారుణం. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రబాబు ప్రభుత్వం హోంగార్డుల సమస్యలపై ఆలకించడంలేదని, ఎన్ని వినతులు చేసినా అవి బుట్టదాఖలవుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. 15 సంవత్సరాల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో నియమితులైన దాదాపు 200 మంది హోంగార్డులు చాలీచాలని రోజు వారి వేతనాలతోను, కుటుంబాలకు దూరంగా ఉంటూ తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారు.వారంతా రాష్ట్ర స్థానికతను కలిగి ఉన్నారు. ఇంటర్మీడియట్ వరకు వారి చదువు రాష్ట్రంలోనే కొనసాగింది. దీంతో వారు తెలంగాణలో నాన్ లోకల్‌గా పరిగణించబడుతున్నారు. ఈ కారణాలతో తెలంగాణలోని కానిస్టేబుల్ ఎంపికలో హోంగార్డులకు ఇచ్చే వెసులుబాటును కోల్పోతున్నామని హెూంగార్డులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర కానిస్టేబుల్ ఎంపికలో దరఖాస్తు చేసుకోగా, వారి సర్వీసు తెలంగాణలో ఉండటంతో. .వారికి రాష్ట్ర కోటా వర్తించబోదని చెబుతున్నారని, ఫలితంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హోంగార్డులు నష్టపోతున్నారన్నారు.ఇప్పటికైనా చిన్న ఉద్యోగులు హెూంగార్డుల సమస్యలను రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇరు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు,రేవంత్‌రెడ్డి ఈ సమస్యపై దృష్టి నిలిపి సమస్యకు పరిష్కారం చూపాలని బాధిత హెూంగార్డులు ఎదురు చూస్తున్నారు.

---

# సామ్రాజ వాదుల వల్ల భారతదేశానికి ముప్పు

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి**

**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ)**





సిపిఐ ఖిలా వరంగల్ మండల సమితి సమావేశం శివనగర్ తమ్మర భవన్ లో ఓర్సు రాజు అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి హాజరై మాట్లాడుతూ.. దేశంలోని పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులేనని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ఆచరణలో అరాకొర అమలు చేసి గొప్పలు చెప్పుకుంటున్నాయని ఆరోపించారు. కేంద్రంలో ప్రధాని మోదీ పరిపాలనలో దేశం తిరోగమనానికి వెళ్లిందని, కేవలం ప్రసంగాలు, మాటలు తప్పితే ప్రజలకు చేసేందేమీ లేదని విమర్శించారు. దేశంలో నెలకొన్న సమస్యలు ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్న చందంగా తయారైయ్యాయని విమర్శించారు. ఇరాన్‌పై యుద్ధం చేస్తున్న అమెరికా, ఇజ్రాయెల్‌ల సామ్రాజ్యవాదం నశించాలని, ఈ యుద్ధం కారణంగా మన దేశంలో పెరిగిన గ్యాస్, నిత్యావసరాల ధరలను అదుపు చేయటంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. అమెరికా యుద్ద చర్యలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తక్షణమే మౌనం వీడి, ఇరాన్‌పై అమెరికా - ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న యుద్దాన్ని ఖండించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండున్నర ఏళ్ల కావొస్తున్నా ప్రజా సమస్యలు పరిష్కారంలో జాప్యం కారణంగా రాష్ట్రంలో పూర్తిగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా సిపిఐ పోరాడుతుందని ప్రజా పోరాటాల పార్టీ సిపిఐకి చేయూతనివ్వండి ఏప్రిల్ ఒకటి నుండి పది వరకు సిపిఐ ఇంటింటి మాస్ ఫండ్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయండి.ఈ కార్యక్రమంలో ఖిలా వరంగల్ సహాయ కార్యదర్శి తాళ్లపల్లి జాన్ పాల్, మండల కార్యవర్గ సభ్యులు సుంకరి భవాని, నల్లతీగల కుమార్, గజవెల్లి చిరంజీవి, ఉప్పుల రవి, మండల సమితి సభ్యులు రోళ్ళ యాదమ్మ, జట్టి విజయలక్ష్మి, కుమార్, బాబు, ఖాజా మైనుద్దీన్, రాజేందర్ పాల్గొన్నారు.

# కరాటేతో ఆత్మరక్షణ

**వివేకానంద విద్యాలయంలో ఘనంగా కరాటే బెల్ట్ టెస్ట్**





**జనోదయ : గంగాధర మార్చి 31:** గంగాధర వివేకానంద విద్యాలయంలో ఒకినావా కరాటే సంస్థల ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ పరీక్షను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 90 నుంచి 100 మంది విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొని కరాటేలోని వివిధ స్థాయిల బెల్టులు మరియు సర్టిఫికెట్లు సాధించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ , ఒకినావా కరాటే సంస్థల చీఫ్ ఎగ్జామినర్ కె. వసంత్ కుమార్ హాజరయ్యారు. అలాగే కరాటే శిక్షకులు పుల్లురి శ్రీనివాస్ , వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి , డైరెక్టర్ అనంత రెడ్డి , ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అమ్మాయిలకు ఆత్మరక్షణ చాలా అవస రమని, ప్రతి అమ్మాయి కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మస్థైర్యం, ధైర్యం మరియు ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల శారీరక-మానసిక వికాసానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

# మాదక ద్రవ్యాలను నియంత్రించండి

**గంజాయి విక్రేతలను గుర్తించండి**

**ఎన్ఫోర్స్మెంట్ విధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**వరంగల్ సిపి సన్‌ప్రీత్ సింగ్**

**జనోదయ, వరంగల్ క్రైమ్, మార్చి 31:** వరంగల్ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా తో పాటు, గుట్కా విక్రయాలు, రేషన్ బియ్యం, పేకాటను కట్టడి చేసేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ ఫోర్స్‌మెంట్ ద్వారా నియంత్రించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశాన్ని మంగళవారం కాకతీయ మెడికల్ కళాశాలలో ఎర్పాటు చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నేరాల నియంత్రణకై తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేస్తూ కమిషనరేట్ పరిధిలో పేకాటరాయుళ్ళపై కఠినంగా వ్యవహరించాలని, ప్రధానంగా శివారు ప్రాంతాల్లో స్థానిక పోలీసులు నిరంతరం నిఘా పెట్టాలని, చోరీలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని సూచించారు.

**సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

అధికంగా చోరీలు జరిగే ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, అదే విధంగా ప్రజల భాగస్వామ్యంతో కాలనీలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని, స్టేషన్ అధికారులు తమ పరిధిలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్‌కు అనుసంధానం చేయాలని ఆదేశించారు.



**గంజాయి విక్రేతలను గుర్తించాలి..**

గంజాయి వినియోగదారున్ని పట్టుకోవడంతో మన బాధ్యత అయిపోతుందని అనుకొకుండా గంజాయిని విక్రయించే వారిని గుర్తించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకొని అరెస్టు చేయాలని సూచించారు. రాబోవు హనుమాన్ జయంతి వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికలతో బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

## సజావుగా సాగిన మంథని సహకార సంఘం సర్వసభ్య సమావేశం

**జనోదయ, మంథని:**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని కార్యాలయంలో మంగళవారం జరిగిన 88వ సర్వసభ్య సమావేశం సజావుగా జరిగింది. సంఘ అఫిషియల్ పర్సన్ ఇంచార్జి కె.అనిల్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, ఆర్టిఐ మెంబర్ మంథని సురేష్, సంఘ మాజీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మాజీ ఎంపిపి కొండ శంకర్, మాజీ ఏఎంసి చైర్మన్ ఆకుల కిరణ్, సంఘ మాజీ చైర్మన్ ఎక్కేటి అనంత రెడ్డి, కెడిసిసి బ్యాంకు మేనేజర్ కె.ఉదయశ్రీ, మున్సిపల్ కౌన్సిలర్లు, సంఘ మాజీ డైరెక్టర్లు, పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొని పలు అంశాలపై ప్రసంగిశీచారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ జమ ఖర్చుల పట్టికను చదివి వినిపించారు. అలాగే సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమివ్వడంతో పాటు సభ్యుల సూచనలను తీసుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు కుర్ర లింగయ్య, మద్దికట్ల స్రవంతి, జంబోజు శ్రీమతి, వేముల లక్ష్మి, ఎల్లంకి వంశీధర్, సర్పంచు ఆర్ల నాగరాజు, పోచయ్య, గుడిసె గట్టయ్య, గట్టయ్య, సంఘ మాజీ డైరెక్టర్లు ఆకుల రాజబాపు, మాచిడి రాజుగౌడ్, పెద్దిరాజు ప్రభాకర్, రావికశీటి సతీష్ కుమార్, కొత్త శ్రీనివాస్, దేవల్ల విజయ్ కుమార్, నాయకులు మూల పురు షోత్తం రెడ్డి, రామడుగు మారుతి, గోటికార్ కిషన్,గుండా పాపారావు, పర్శవేన మోహన్,ఎరుకల ప్రవీణ్, అయిలి శ్రీనివాస్, ఊట్ల అనిల్, డిగంబర్. , మంథని లక్ష్మణ్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.





## చికిత్స కోసం రూ.3 లక్షల ఎల్ఓసీ మంజూరు

**జనోదయ,మంథని:**

తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో మంథని మండలం దుబ్బపల్లికి చెందిన అరిపెల్లి ప్రసాద్‌కు ముఖ్య మంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.3 లక్షల ఎల్ఓసీ మంజూరైంది. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రసాద్‌కు ఆర్థిక సహాయం అందేలా మంత్రి చర్యలు తీసుకున్నారు. అనంతరం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆసుపత్రి ప్రతినిధుల ద్వారా ఎల్ఓసీ అందజేశారు. ఈ సహాయం అందించిన మంత్రికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చంద్రుపట్ల సునీల్ రెడ్డి

**జనోదయ, మంథని:**



పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గనికి చెందిన చంద్రుపట్ల సునీల్ రెడ్డిని బీజేపీ రాష్ట్ర పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగింది. తన పై నమ్మకంతో రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన బాధ్యతకి అన్ని విధాలుగా కట్టుబడి ఉంటానని,తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు, ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతున్నానని సునీల్ రెడ్డి వెల్లడించారు, కార్యకర్తలలో మరింత నూతన ఉత్సాహం కలిగిందని, రానున్న రోజుల్లో బీజేపీ పార్టీని మంథని నియోజకవర్గంలో మరింత బలోపేతం చేస్తాని సునీల్ రెడ్డి అన్నారు.

# నిర్మాణ కార్మికుల భద్రతే లక్ష్యం

**సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్**

**జనోదయ: శేరిలింగంపల్లి మార్చి 31:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం, భద్రత, బీమాపై అవగాహన కల్పించేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో కొల్లూరు, నార్సింగి, గచ్చిబౌలి ప్రాంతాలకు చెందిన నిర్మాణ కార్మికుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లేబర్ డిపార్ట్‌మెంట్, మున్సిపల్ కార్పొరేషన్, ప్రావిడెంట్ ఫండ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, కార్మికుల చట్టపరమైన హక్కులు, ప్రభుత్వ పథకాలు మరియు ఇన్స్యూరెన్స్ ప్రయోజనాలపై సమగ్రంగా వివరించారు. పని ప్రదేశాల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారా ప్రాణహానిని అరికట్టవచ్చని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ, . మహిళలు, చిన్నారుల విషయంలో లేదా ప్రమాదాలు జరిగినప్పుడు గుర్తింపులో ఎదురయ్యే సమస్యలను నివారించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. లేబర్ క్యాంపుల్లో స్పష్టమైన నిబంధనలు, భద్రత చర్యలు కచ్చితంగా అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రయోజనాలు కార్మికులకు అందేలా సంబంధిత శాఖలతో సమన్వయంగా పనిచేయాలని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి డీసీపీ సిహెచ్ శ్రీనివాస్



మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, భద్రత మరియు చట్టపరమైన నిబంధనల అమలుపై పలు కీలక సూచనలు చేశారు. కార్మికులకు తగిన సౌకర్యాలు కల్పించడం, ఆరోగ్య మరియు భద్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించడం అత్యవసరమని పేర్కొన్నారు. పిఎఫ్ ప్రాంతీయ కమిషనర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల భవిష్యత్ భద్రత కోసం ఈపీఎఫ్ చట్టం అమలు ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ చట్టం నిర్దిష్ట సంఖ్యకు పైగా ఉద్యోగులు ఉన్న సంస్థలకు వర్తిస్తుందని, ఒకసారి అమల్లోకి వచ్చిన తరువాత ఉద్యోగుల సంఖ్య తగ్గినా కూడా కొనసాగుతుందని వివరించారు. నిర్దిష్ట వేతన పరిమితి వరకు ఉన్న ఉద్యోగులకు పీఎఫ్ సభ్యత్వం తప్పనిసరి అని, ఉద్యోగి అంటే సంస్థలో వేతనం కోసం పనిచేసే ప్రతి వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ చట్టం కింద ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్, ఇన్స్యూరెన్స్ పథకాల ద్వారా ఉద్యోగులకు భవిష్యత్‌లో ఆర్థిక భద్రత కల్పించబడుతుందని చెప్పారు. లేబర్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ పనిచేసే ప్రదేశాల్లో కార్మికుల హక్కులు, వారి ప్రయోజనాల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల పూర్తి వివరాలు సేకరించి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్మికులకు కనీస వేతనాలు తప్పనిసరిగా చెల్లించడంతో పాటు, అదనపు పని చేస్తే ఓవర్‌టైం వేతనం ఇవ్వాలని చెప్పారు. సిఎంసి డిప్యూటీ కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ నిబంధనలు పాటించని నిర్మాణ సైట్లపై జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే కఠిన చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు. కార్మికులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం, మరుగుదొడ్లు, తాగునీరు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం తప్పనిసరి అని సూచించారు. పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడాలని, లేకపోతే కార్మికులు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి అడిషనల్ డీసీపీ ఎం. ఉదయ్ రెడ్డి, పీఎఫ్ కమిషనర్ మనోజ్ కుమార్, కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ శ్యామ్ సుందర్ రెడ్డి, సిఎంసి డిప్యూటీ కమిషనర్లు కృష్ణమోహన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110



## పొత్తిళ్ల నుంచి హత్యల దాకా

## కన్నవారు రాస్తున్న...

# రక్త చరిత్రలు

- మద్యం మత్తులో భార్యాపిల్లలపై దాడి.. తల్లీ కొడుకు మృతి
- భర్త వేధింపులు భరించలేక పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య
- ఫ్లష్ ట్యాంక్‌లో పసికందు మృతదేహం..
- వేర్వేరు ఘటనల్లో ఆరుగురు మృతి

**ప్రాణం పోసే చేతులే ప్రాణం తీస్తున్నాయి.నూరేళ్లు నిండక ముందే చిన్నారుల ఆయుష్షను కన్నవారే హరిస్తున్నారు. క్షణికావేశం, వివాహేతర సంబంధాలు, ఆర్థిక ఇబ్బందులు ఇలా అనేక కారణాలతో పసి పిల్లల రక్తంతో కన్నవారి చేతులు తడిసిపోతున్నాయి.నిత్యం ఎక్కడో ఓచోట అనేక విషాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.తాజాగా మద్యం మత్తులో ఓ వ్యక్తి భార్య, పిల్లల ప్రాణాలు తీసిన ఘటన ఒకచోట.. భర్త వివాహేతర సంబంధంతో భార్య తన పిల్లలను చంపి, తాను తనువు చాలించిన ఘటన మరోచోట.. ఫ్లష్ ట్యాంక్‌లో శిశువు మృతదేహం.. తాజాగా హైదరాబాద్‌లో జరిగిన ఈ దారుణ ఘటనలు ఉలిక్కిపడేలా చేస్తున్నాయి..**

**జనోదయ:హైదరాబాద్:**

ప్రాణం పోసే చేతులే ప్రాణం తీస్తున్నాయి.నూరేళ్లు నిండక ముందే చిన్నారుల ఆయుష్షను కన్నవారే హరిస్తున్నారు. క్షణికావేశం, వివాహేతర సంబంధాలు, ఆర్థిక ఇబ్బందులు ఇలా అనేక కారణాలతో పసి పిల్లల రక్తంతో కన్నవారి చేతులు తడిసి పోతున్నాయి.నిత్యం ఎక్కడో ఓచోట అనేక విషాద ఘటనలు చోటుచేసు కుంటున్నాయి.తాజాగా మద్యం మత్తులో ఓ వ్యక్తి భార్య, పిల్లల ప్రాణాలు తీసిన ఘటన ఒకచోట.. భర్త వివాహేతర సంబంధంతో భార్య తన పిల్లలను చంపి, తాను తనువు చాలించిన ఘటన మరో చోట.. ఫ్లష్ ట్యాంక్‌లో శిశువు మృతదేహం.. తాజాగా హైదరాబాద్‌లో జరిగిన ఈ దారుణ ఘటనలు ఉలిక్కిపడేలా చేస్తున్నాయి..

వివరాలు ఇలా ఉన్నాయి.. తల్లి ఇద్దరి బిడ్డలను తన చీర కొంగుతో ఉరితీసి ఆపై తాను తనువు చాలించిన విషాదకర ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కూకట్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా చెన్నరావు పేట మండలం మాణిక్యాల తండాకు చెందిన ప్రవీణ్ అదే ప్రాంతానికి చెందిన బానోతు స్రవంతి(27)ని 13 ఏండ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. కూకట్ పల్లి పరిధి కైత్లాపూర్ రాఘవేంద్ర నగర్ కాలనీలో సొంత ఇంటిలో ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.ఈ దంపతులకు కార్తీక్(12), కౌశిక్(10) ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా ప్రవీణ్ రెండేండ్ల క్రితం వేరే అమ్మయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. దీంతో దంపతుల మధ్య తరుచుగా గొడువలు జరుగుతున్నాయి. నాలుగు రోజుల క్రితం ఇంట్లో పెద్ద గొడువ జరగడంతో స్రవంతి పుట్టింటికి వెళ్లిపోయింది. ప్రవీణ్ స్రవంతి ఇంటికి వెళ్లి పెద్ద మనుషుల మధ్య పంచాయితీ పెట్టించి భార్యను, పిల్లలను మంచిగా చూసుకుంటానని సోమవారం సాయంత్రం కైత్లాపూర్‌కు చేరుకున్నారు. మంగళవారం ఉదయం రోజులాగే ప్రవీణ్ పనికి వెళ్లాడు. మధ్యాహ్నం 1.30 గంటలకు భోజనానికి ఇంటికి వచ్చే సరికి ఇంటి డోరు లోపలి నుంచి లాక్ చేసి ఉండడంతో చుట్టు పక్కల వారి సహాయంతో డోర్ తీసి చూసే సరికి భార్య, ఇద్దరు పిల్లలు విగత జీవులుగా కనిపించారు. అదేవిధంగా మద్యం మత్తుతో విచక్షణ కోల్పోయిన ఓ వ్యక్తి భార్య, కొడుకు, కూతురిపై రోకలి బండతో దాడి చేశారు. భార్య, కుమారుడు మృతిచెందగా, కూతురు దవాఖానలో చికిత్స పొందుతున్నది. ఈ విషాదకర ఘటన రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండల పరిధిలో జరిగింది. ఆమనగల్లు మండలం సీతారాం నగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని పులిగోనిపల్లి తండాకు చెందిన బాణావత్ రాందాస్ నాయక్‌కు భార్య కవిత (28), ముగ్గురు ఆడపిల్లలు పవిత్ర (11) పావని (10) ప్రణీత, ఒక కుమారుడు హర్షిత్ (5) ఉన్నారు. పవిత్ర, పావని ఇద్దరు హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నారు. మద్యానికి బానిసైన రాందాస్ నాయక్ తరుచూ భార్యతో గొడవ పడుతూ సోమవారం రాత్రి భార్య కవిత, కుమారుడు హర్షిత్, కూతురు ప్రణీతపై రోకలి బండతో దాడిచేశాడు. కవిత, హర్షిత్ అక్కడికక్కడే మృతి చెందగా, గాయపడిన ప్రణీతను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని దవాఖానకు తరలించారు. వాష్‌రూమ్ ఫ్లష్‌ట్యాంక్‌లో శిశువు మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి రాందేవరావు ఆసుపత్రి ఓపీడీ మహిళల వాష్ రూమ్‌ను క్లీన్ చేయడానికి వెళ్లిన ఆయా నర్సమ్మకు ఫ్లష్‌ట్యాంక్‌లో పసికందు మృతదేహం కనిపించింది. నర్సమ్మ ఆసుపత్రి సిబ్బందికి పోలీసులుకు సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మహిళ బిడ్డకు జన్మనిచ్చి ట్యాంకులో పడేసి ఆధారాలు దాచే ప్రయత్నం చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పసికందు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. ఈ విషాద ఘటనల్లో పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అకాల వర్షాలు..అన్నదాత ఆగమాగం

**తడిసిన పసుపు, పొద్దుతిరుగుడు పంటలు**

**జగిత్యాల, మంచిర్యాల, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వేల ఎకరాల్లో పంట నష్టం**

**జనోదయ:హైదరాబాద్:**

అకాలవర్షం యాసంగి పంటలను దెబ్బతీసి రైతులను ఆగమాగం చేసింది. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారజాము వరకు ఉమ్మడి కరీంనగర్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. గింజ గట్టిపడే దశలో నవనవలాడుతున్న వరిపంట వాలిపోయింది. కంకుల దశకొచ్చి నిటారుగా ఉన్న మొక్కజొన్న పంట కూడా గాలివాన ఉధృతికి నేలపై తివాచీ పరిచినట్లుగా ఒడిగిపోయింది. టెంకదశలో ఉన్న మామిడి రాలిపోవడంతో భారీ మొత్తంతో తోటలను కొనుకున్న రైతులైతే లబోదిబోమంటున్నారు. విద్యుత్తు స్తంభాలు కూలిపోయాయి. చెట్లు, కొమ్మలు విరిగి తీగలపై పడ్డాయి. ఫలితంగా అనేకచోట్ల విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి తదితర మార్కెట్ యార్డుల్లో అమ్మకానికి తెచ్చిన మక్కలు, పసుపు పంటలు తడిసిపోయాయి. మిరప పంటకూ భారీగానే నష్టం జరిగింది. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 6,155 ఎకరాల్లో మామిడి పంట దెబ్బతింది. 1,200 ఎకరాల్లో వరి, 1,400 ఎకరాల్లో మొక్కజొన్న, 550 ఎకరాల్లో నువ్వుల పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారు. జిల్లాలో 40చోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడటంతో విద్యుత్తు లైన్లు దెబ్బతిన్నాయి. కథలాపూర్ మండలం తక్కలపల్లిలో 11 కేవీ విద్యుత్తు స్తంభాలు నేల కూలాయి. వెల్గటూరు మండలం బీరుసాని గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వంట గదిపై చెట్టు విరిగిపడింది. భీమారం, మేడిపల్లి, ఇబ్రహీంపట్నం తదితర మండలాల్లో చెట్టు కొమ్మలు రోడ్డుపై విరిగిపడ్డాయి.సిరిసిల్ల జిల్లాలో మొక్కజొన్న, మామిడి పంటలతో పాటు కల్లాల వద్ద ఆరబోసిన పొద్దుతిరుగుడు గింజలు తడిసిపోయాయి. గంభీ రావుపేట మండలం దమ్మన్నపేట, కుర్తిలింగంపల్లి గ్రామాల్లో మామిడి పంటకు నష్టం వాటిల్లింది. జిల్లా లోని పలు మండలాల్లో వరి గింజలు నేలరాలాయి. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని పారువెళ్ల, మాదాపూర్‌లో మొక్కజొన్న పంట నేలవాలింది. మామిడికాయలు రాలిపోయాయి. పెద్దపల్లి జిల్లాలో 2,231 ఎకరాల్లో వరి, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. అంతర్గాం, ధర్మారం, ఓదెల, పాలకుర్తి, పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలాల్లోని 55 గ్రామాల్లో 410 ఎకరాల్లో వరి పంట, 1,757 ఎకరాల్లో మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. మంచిర్యాల జిల్లాలో 2,143 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. 1,792 ఎకరాల్లో మొక్కజొన్న, 351 ఎకరాల్లో వరి పంటకు నష్టం కలిగింది. గాలులతో కొన్నిచోట్ల విద్యుత్తు స్థంభాలు కూలాయి. జైపూర్, నెన్నెల, భీమారం, చెన్నూర్‌లో మామిడి కాయలు నేలరాలడంతో రైతులు ఆందోళన



చెందుతున్నారు. ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలంలో చెట్లు విరిగి తీగల మీద పడటంతో విద్యుత్త సరఫరాకు అంతరాయం ఏర్పడింది. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 2,600 ఎకరాల్లో వరి సహా మొత్తంగా 2,800 ఎకరాల్లో పంటలకు నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డుకు తెచ్చిన పసుపు పంట పూర్తిగా తడిసిపోయింది.